19 నాటికి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఏర్పాట్లు పూర్తి కావాలి

జులై 20 నుండి ఆగష్టు 2 వరకు ర్యాలీ

ఏర్పాట్ల పై సమీక్షించిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ఈ నెల 20 నుండి జిల్లాలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి లైన్ డిపార్టుమెంటు అధికారులంతా తమ శాఖలకు అప్పగించిన ఏర్పాట్లను ఈ నెల 19 నాటికే పూర్తి గావించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రోజుకు కనీసం వెయ్యి మంది అభ్యర్థులు హాజరు అయ్యే అవకాశం ఉందని, ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాలి ని విజయవంతం చేయాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి వారితో సమన్వయం చేసుకుంటూ అవసరమగు ఏర్పాట్లను గావించాలన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోనిర్వహించిన సమావేశం లో జిల్లా అధికారులతో ఏర్పాట్లు, నిధుల సమీకరణ, ఖర్చుల పై సమీక్షించారు. ఈ ర్యాలీ కి అన్ని శాఖలు సమన్వయం తో పని చేయాలన్నారు. పి.టి.సి లో జరిగే ఈ ర్యాలీ కి అవసరమగు బారికాడింగ్ , రన్నింగ్ ట్రాక్ , రైన్ ప్రూఫ్ షెల్టర్స్ , షామియానాలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులకు, లైటింగ్, విద్యుత్ ఏర్పాట్లను చేయాలని, విద్యుత్ అధికారులకు , సిసి టి వి లను, ఐ.టి కు సంబంధించిన కార్యక్రమాలను డి.ఐ.ఓ చూడాలని సూచించారు. తాగు నీరు, స్నాక్స్, తాత్కాలిక మరుగు దొడ్లు, అందరికీ ఆహారం, అల్పాహారం చూడాలని విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు ఆదేశించారు. అవసరం మేరకు వాహనాలను , బస్సు లను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారికి సూచించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో మాట్లాడగల ఉపాధ్యాయులను అనౌన్స్మెంట్ కోసం ఏర్పాటు చేయాలని డి.ఈ.ఓ కు సూచించారు. సెట్విజ్ సి.ఈ.ఓ అందరి అధికారులతో ఎప్పటి కప్పుడు మాట్లాడుతూ సమన్వయం చేసుకోవాలని అన్నారు. అధికారులంతా పి.టి.సి గ్రౌండ్స్ ను సందర్శించి అవసర్తమగు ఏర్పాట్లను ఆర్మీ అధికారులతో కూడా మాట్లాడుతూ చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా ఎస్.పి దీపికా పాటిల్ , సెట్విజ్ సి.ఈ.ఓ బి. రాంగోపాల్ , మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు, డి.ఎస్.పి శేషాద్రి, డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో నూతన ఒరవడి

నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని చెప్పారు. గురువారం నగరంలోని 10వ డివిజన్ పరిధి మస్తాన్ వీధి, సుంకర వీధి తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నగర డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారికి స్థానికులు సాదర స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఆరా తీశారు. అక్కడికక్కడే పరిష్కారం చూపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అవినీతి, లంచ గొండితనం లేని పాలనను ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తూ పారదర్శక పాలన సాగిస్తు న్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుంచి కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా పాటుపడుతున్నారన్నారు. ప్రతిరోజూ నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. మరో మారు మనమంతా ఆయనకు మద్దతు పలికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ డివిజన్ లో ఇళ్ల స్థలాలు, వీధి దీపాలు, డ్రైన్ల సమస్యలను కొంతమంది తీసుకొచ్చారని.. సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ నడిపేన శశి భార్గవి, కార్పొరేటర్ ఎస్.పద్మ, మహేష్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాపురం వద్ద డంపింగ్ యార్డ్ లో

చెత్త తరలింపును మున్సిపల్ కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ఏఎంసీ మార్కెట్ యార్డ్ దారి కృష్ణాపురం రోడ్డుకి వెళ్లే పాత డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను రీసైక్లింగ్ చేయడానికి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. మున్సిపల్ కమీషనర్ ఎస్. శ్రీనివాస రావు వార్డు పర్యటనలో భాగంగా సిరిపురపు వీధి దగ్గర ఉన్న పాత డంపింగ్ యార్డు వద్ద ఉన్న చెత్తను రీ సైక్లింగ్ చేయుటకు లేగిసిప్ మేనేజ్మెంటు మిషన్ అక్కడ ఏర్పాటు చేస్తున్నందున సదరు స్థలమును చదునుపనులు పరిశీలించారు. ఈ కార్యక్రమములో డిప్యూటి ఎజిక్యూటివ్ ఇంజినీరు, శానిటరీ ఇన్స్పెక్టరు, ఇన్విరాన్మెంటు ఇంజనీరు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కడుబండి జన్మదిన వేడుకలు

- భారీ గజమాలలతో ఎమ్మెల్యేను సత్కరించిన అభిమానులు
- హోరెత్తిన ప్రజాభిమానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు పట్టణంలోని శిరికి రిసార్ట్స్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్.కోట పట్టణంలోని శ్రీదారగంగమ్మ, శ్రీ దుర్గాదేవి, శ్రీలక్ష్మీగణపతి ఆలయాల్లో ఎమ్మెల్యే కడుబండి ఐదు మండలాల నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శిరికి రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సభకు రాష్ట్ర కొప్పుల వెలమ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, జీసీసీ రాష్ట్ర చైర్మన్ శోభ స్వాతిరాణి, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జామి జెడ్పిటీసీ గొర్లె సరయు, వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జామి ఎంపీపీ సబ్బవరపు అరుణ, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాస్, కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, సీనియర్ నాయకులు గొర్లె రవికుమార్, శానాపతి చంద్రరావు, వైఎస్సార్సీపీ ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, శ్రీపుణ్యగిరి ఉమాకోటిలింగేశ్వర స్వామి ట్రస్టు బోర్డు చైర్మెన్ పొలమరశెట్టి రామకృష్ణ, ఐదు మండలాల పరిధిలోని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పలు మండలాల నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది అభిమానులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కడుబండికి పుష్పగుచ్చాలు, దుస్సాలువాతో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కడుబండి అభిమానులు, నాయకుల సమక్షంలో 57 కిలోల భారీ కేకును కట్ చేశారు.

అలమండ పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ పిహెచ్‌సిని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈసందర్భంగా వైద్యాధికారుల పనితీరుపై ఆరాతీసారు. అనంతరం పిహెచ్‌సి పరిదిలోని కుమరాం గ్రామంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించి పరిశీలన చేసారు. మందుల నిల్వలను తనిఖీ చేసి రికార్డులను,ఈసంజీవని యాప్‌ను పరిశీలించారు. అక్కడేఉన్న ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న వైద్య సేవాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు అందుతున్న సేవలను, వారిలో ఎంతమందికి రక్తహీనత ఉందో, ఎంతమంది సెంటర్‌కు వచ్చి భోజనం తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లోని ఐరన్ స్టాక్‌ను పరిశీలించారు. ఈతనిఖీలలో అలమండ పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు పితృవియోగం



విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) తండ్రి. మజ్జి నరసింగరావు గురువారం మృతి చెందారు.పట్టణంలో ని ప్రదీప్ నగర్ లోని జెడ్పి చైర్మన్ ఇంటివద్ద అభిమానుల సందర్శనార్థం నరసింగరావు పార్థివ దేహాన్ని వుంచారు. విజయనగరం జిల్లా నుంచే కాకుండా విశాఖ,శ్రీకాకుళం ప్రాంతాల నుంచి వచ్చిన వైసిపి నాయకులు,కార్యకర్తలు నరసింగరావు కు నివాళులర్పించి,మజ్జి శ్రీనివాసరావు కుటుంబానికి తమ సంతాపాన్ని తెలిపారు.

కుమిలి, తిప్పలవలస లలో తాగునీటి సమస్య తీర్చాలి

అధికారులపై తిరగబడ్డ స్థానికులు

విశాలాంధ్ర-పూసపాటిరేగ జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం కుమిలి, తిప్పలవలస గ్రామాల్లో జరిగాయి. గ్రామానికి వచ్చిన మండల అధికారులను చూసి గ్రామ ప్రజలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు ప్రతి రోజు సముద్ర నీళ్లలో తడిసి ఉంటాం కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు లేక విలవిల్లాడిపోతున్నామని నీటి సరఫరా కోసం ఈ మధ్య కాలంలో ఏర్పాటు చేసిన పైపులైన్లు ఎక్కడికక్కడే వదిలేసారని అడిగే నాథుడే కరువయ్యాడని అధికారులపై ప్రజలు హఠాత్తుగా తిరగబడ్డారు. దీంతో కంగుతిన్న అధికారులు ఇప్పటికే ఈ విషయంపై మాకు అవగాహన ఉందని పైప్ లైన్లు కన్స్ట్రక్షన్ లో ఉండడం పని కొంచెం నిదానంగా జరుగుతున్న మాట వాస్తవమే అని అయినప్పటికీ త్రాగునీరు కోసం విజయనగరం బయోటెక్ కంపెనీ ఆర్వో ప్లాంట్ ని ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉందని అది పూర్తయి పోతే తాగునీటికి పైపులైన్ అయిపోతే వాడకం నీరు కి ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తిగా పరిష్కారం అయిపోతుందని ఈవోపీఆర్డి శ్రీనివాసు నచ్చ చెప్పారు దానితో శాంతించిన ప్రజలు సురక్ష కార్యక్రమంలో వారికి వచ్చిన ధృవపాత్రలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఐ భాస్కరరావు ఈవో పి ఆర్ డి డి శ్రీనివాసరావు గ్రామ సచివాలయ సిబ్బంది వైసీపీ నాయకులు పాల్గొన్నారు

ప్రజలకు ఉచితసేవలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం

ఇన్‌ఛార్జి ఎంపిడిఓ బానోజీ రావు,

డిప్యూటీ తహసిల్దార్ స్వర్ణకుమార్

విశాలాంధ్ర-గంట్యాడ : జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు దగ్గరలో మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇన్‌ఛార్జి ఎంపిడిఓ బానోజీ రావు, డిప్యూటీ తహసిల్దార్ స్వర్ణకుమార్ అన్నారు. గురువారం పెదవేమలి గ్రామంలో సర్పంచ్ పాపు నాయుడు ఎంపీటీసీ భవాని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులును ప్రజల వద్దకు పంపిజగనన్న సురక్ష కార్యక్రమంద్వారా 11 రకాల ధ్రువపత్రాలు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని సచివాలయాద్వారా అనేక సేవలు అందజేయడం జరుగుతుందని వీటిని ప్రజలందరూ సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో

హారికకు స్వర్ణపతకం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఢిల్లీలో నిర్వహిస్తున్న యూత్ కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కొండవెలగాడ క్రీడాకారిణి బెల్లాన హారిక స్వర్ణపతకం సాధించింది. ఈ సందర్భంగా స్వర్ణపతకం సాధించిన బెల్లాన హారికను జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హారిక అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. హారికను అభినందించిన వారిలో కోచ్ చల్లా రాము, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ వల్లూరు శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రచారంలోకి మహాశక్తి చైతన్య రథాలు

విశాలాంధ్ర-భోగాపురం: రాజమండ్రి మహానాడులో మహాశక్తి పేరుతో ప్రగటించిన మినీ మేనిఫెస్టోతో వాహనాలు సిద్ధంఅయ్యాయి. మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలతో పాటు పసుపు వర్ణంతో ఆకర్షణీయంగా తయారుచేసిన వాహనాలను ఇంచార్జి ఇకపై వాడాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని బంగార్రాజు తెలిపారు. ఇందులో భాగంగా విజయనగరం జిల్లా నుంచి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు కారును చైతన్యరథం గా తయారుచేసి బుధవారం ఆయనకు అందజేశారు. ఇకపై ప్రతి గ్రామానికి ఈ వాహనంపై వెళ్లి మహాశక్తి పేరుతో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్టానం ఆదేశించినట్లు బంగార్రాజు గారు తెలిపారు. 175 నియోజకవర్గాలకు ఇటువంటి వాహనాలు సిద్ధం చేసి పార్టీ కార్యాలయం నుంచి అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు

పిఏసిఎస్ చైర్మన్ కనక సింహాచలం

విశాలాంధ్ర-డెంకాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పి ఎ సి ఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం విజ్ఞప్తి చేశారు డెంకాడ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు 11 రకాల ధ్రువ పత్రాలు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా పొందవచ్చు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూపారాణి వ్యవసాయ అధికారి నిర్మల డి టి గ్రామ సర్పంచ్ పతివాడ గౌరీ వైస్ సర్పంచ్ పి ఆదినారాయణ వైసీపీ నాయకులు సిరికి అప్పారావు వార్డు మెంబర్లు కర్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

FEDBANK
FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలైన **రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు): - 1) శ్రీ సాయిరామ్ కండుల (2) శ్రీమతి లీలావతి కండుల (సహ-రుణగ్రహీత) (3) ఎం/ఎస్. శ్రీ కెవిఎస్‌ఆర్ సూపర్ మార్కెట్** దాని యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న **కె.సాయి రామ్, గాంధీ (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **18.04.2023 నాటికి రూ.30,87,727/- (ముప్పై లక్షల ఎనభైఏడు వేల ఏడువందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **ఏప్రిల్ 21, 2023** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు తేదీ: ఏప్రిల్ 25, 2023న వార్తాపత్రికలో ప్రచురించడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **జులై 12, 2023** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకోనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **18.04.2023** నాటికి **రూ.30,87,727/- (ముప్పై లక్షల ఎనభైఏడు వేల ఏడువందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి లోబడి వుందునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.
హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
షెడ్యూల్-ఎ: ఆస్తి వివరాలు : (ఎఫ్‌ఎఫ్‌ఎస్‌ఎల్‌కు తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు): విజయనగరం జిల్లా, విజయనగరం జిల్లా చీపురుపల్లి జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, చీపురుపల్లి గ్రామం & పంచాయతీ మరియు మండలం, బట్టు వీధి, చీపురుపల్లి రెవిన్యూ, టౌన్ సర్వే నం.51/1 కిందకు వచ్చునది మున్సిపల్ అసెస్‌మెంట్ నం.1383 ఆధారంగా బ్లాక్ నం.11 నందు 875 చదరపు అడుగుల కొలత గ్రౌండ్ ఫ్లోర్ & 875 చదరపు అడుగుల కొలత మొదటి అంతస్తు (అన్ని ఉమ్మడి ప్రదేశాలు కలిసి) కలిగి డోర్ నం.11-58తో ఉన్న 220 చదరపు గజాలు లేదా 183.94 చదరపు మీటర్ల కొలత విస్తీర్ణం మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పొన్నాడ త్రినాథరావుకు చెందిన ఖాళీ బిల్డ, పడమర: సూరు భద్రయ్యకు చెందిన స్థలం, ఉత్తరం: వీధి రాస్తా. కొలతలు: తూర్పు నుంచి పడమర: 58 అ॥లు లేదా 17.40 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 34 అ॥లు లేదా 10.20 మీటర్లు. **శ్రీ సాయిరామ్ కండుల సొంత ఆస్తి.**

తేదీ : జులై 14, 2023
ప్రదేశము : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

వైస్ ఎంపీపీ-2 గా రవికుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మండల ప్రజా పరిషత్ రెండవ ఉపాధ్యక్షులుగా బంకూరు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో రెండవ వైస్ ఎంపీపీ గా ఎన్నికైన రెండవ ఉపాధ్యక్షులుగా ఉన్న పూడి.శంకరరావు కు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఈ పదవి కి గాలి ఏర్పడింది. గురువారం రాష్ట్రంలో ఏర్పడిన ఖాళీలకు ఉప ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల పార్వతీపురం మండలం ఉపాధ్యక్షులు - 2 స్థానానికి నేడు ప్రత్యేక అధికారి సమక్షంలో జరిగిన పరోక్ష ఉప ఎన్నికలో పార్టీ సూచించిన చినబొండపల్లి ఎంపీటీసీ అభ్యర్థి భంకూరు రవి కుమార్, కోరం సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి బీ ఫారమ్ అందజేయడం జరిగినది. అనంతరం సభ్యులు అందరి సమ్మతితో ప్రతిపాదించిన అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపిడిఓ ఎన్ రమేష్, ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ వైస్ ఎంపీపీ1 సిద్ద జగన్నాథ రావు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెల్లంనాయుడువలసలో బోరు పంపులు మరమ్మతులు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చెల్లంనాయుడు వలస గ్రామ పంచాయతీలో సర్పంచ్ వాకాడ పారమ్మ ఆధ్వర్యంలో చేతిబోరు పంపుల మరమ్మతులు గురువారం చేపట్టడం జరిగింది.గ్రామంలో ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పీటర్ పాల్, వాకాడ పారినాయుడు, బోర్ మెకానిక్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయితీపై పశుగ్రాస విత్తనాలు

విశాలాంధ్ర-సంతకవిటీ: సంతకవిటి :పాడి రైతులకు ఆధారం పచ్చిమేతేనని సంతకవిటి పశువైద్య సహాయ సంచాలకులు సత్యప్రకాష్ అన్నారు.బుధవారం సంతకవిటి మండలం తాలాడ గ్రామం లో పశుగ్రాస వారోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పశుగ్రాస పచ్చిమేత పై పాడి రైతులకు అవగాహన కల్పించారు,వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా సబ్సిడీపై చేసిన నాణ్యమైన పశుగ్రాస విత్తనాలను రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది అని.రైతుకు 75 శాతం సబ్సిడీపై బహువార్షిక జొన్నరకాలు విత్తనాలను అందిస్తోంది. 20 సెంట్ల నుంచి ఎకరం పొలం కలిగిన సన్న, చిన్నకారు రైతులకు 5 నుంచి 20 కిలోల వరకు సరఫరా చేస్తారని. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్ పురం డాక్టర్ అనిల్ తలడా ,ఆర్ బి కే ఇంచార్జ్ జయలక్ష్మి పాడి రైతులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థికి ఎమ్మెస్సార్ ఫౌండేషన్ వితరణ



విశాలాంధ్ర-మక్కువ . ఎర్ర సామంత వలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థి నిరుపేద కు చెందిన వాడు కావడం వలన ఆ విద్యార్థి కి కాలేజీ లో జాయన్ కావడానికి అవసరమైన ఆర్థిక సహాయం ,5 సంవత్సరాల మెంటినెన్స్ ఖర్చు భరించడానికి అదే పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాద్యాయులు ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ.శ్రీనివాసరావు ముందుకు వచ్చారు.

జంఝావతి ప్రాజెక్ట్ సాధనకై గ్రామస్థాయి నుంచి రైతులను చైతన్యపర్చాలి

ఏపీ రైతు సంఘంసదస్సులో తీర్మానం

విశాలాంధ్ర-బెలగాం: ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రాజెక్ట్ సాధన కార్యాచరణ సదస్సు గురువారం పార్వతీపురం ఎన్జీవో కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఇప్పటికే రబ్బరు డ్యాం ద్వారా అధికారుల నిర్దేశిం చిన ఆయకట్టుకు కాలువలు ద్వారా సాగునీరు అందటం లేదని కనుక ఈ ఖరీఫ్ సాగునీరు రావాలంటే సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి చెందిన పోతునాయుడు చెరువు నుంచి పాపమ్మవలస గ్రామం పాపమ్మ చెరువు వరకు కాలువలో ఉన్న పెద్ద పెద్ద రాయి బండలను మరియు పూడికలను తప్పలను దొంగలను తొలగించడం ద్వారా తామర చెరువుకు మీరు ఇవ్వగలిగితే తామర చెరువు దిగువనున్న గొలుసు పట్టు చెరువులు గల ఇప్పలవలస, పాపమ్మ వలస, నీలకంఠాపురం, కామందొరవలస, జోగింపేట, అప్పయ్యపేట, సీతానగరం, పెదబోగిలి, బుడ్డిపేట, లక్ష్మీపురం తదితర గ్రామాలకు సాగునీరు అందుతుందని ఆ రకంగా పంటలకు ఎటువంటి కొదవలేదని కావున సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆ పూడికలను తొలగించాలని పాపమ్మవలస ఎస్. వెంకటాపురం గ్రామ సర్పంచులు మరడ గౌరునాయుడు, బుడితి శ్రీనివాసరావు తదితరులు సమావేశం దృష్టికి ఇచ్చారు. గరుగుబిల్లి మండలం కొంకడవరం నుండి కాలువలో ఉన్న పూడికలను, తుప్పలు, డొంకలను తొలగించాలి. అదే సందర్భంలో అత్యం మైనింగ్ కంపెనీ వారు జంఝావతి కాలువపై ఏర్పాటు చేసిన అక్రమ కట్టడంతో పాటు పెద్ద పెద్ద రాళ్లు రప్పలతో కాలువ పూడికపోయిందని చిన్నగుడబ, పెద్దగుడబ గ్రామాలకు ఈ ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందరం గగనమే అని దుప్పాడ పాపి నాయుడు మరియు పలురౌతు చంద్రశేఖర్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. జంఝావతి ప్రాజెక్టు సాధనకు గ్రామాల వారి రైతులతో సమావేశాలు వేసి రాజకీయాలకు అతీతంగా గ్రామ కమిటీలు వేయాలని సూడిగాం గ్రామ సర్పంచ్ పైల సూర్యనారాయణ, మూడడ్ల అప్పలనాయుడు (పుట్టూరు మాజీ ఎంపిటిసి) కొన్ని సూచనలు చేశారు. కార్యాచరణ సాధనకు సెప్టెంబర్ నెలలో విస్తృత సమావేశం వేసి అందులో ప్రణాళిక బద్ధంగా పోరాట కార్యాచరణ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని సంఘం ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రకటిం చారు. ఆయా గ్రామాలలో ఆయకట్టు రైతులతో కాలువల పరిశీలన చేసిన తర్వాత ఆయకట్టు రైతులు జంఝావతి ప్రాజెక్ట్ ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న ఖరీఫ్ సీజన్ సమస్యల పరిష్కరించు కోవడానికి కృషి చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈ.వి నాయుడు సూచించారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు వెలమల సత్యనా రాయణ, మర్రపు సుబ్బినాయుడు, ఆరిబిల్లి తవిటి నాయుడు, ఆర్. తిరుపతిరావు, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తుచర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న

విశాలాంధ్ర-కురుపాం: వర్షాకాలం నేపథ్యంలో గిరిజన ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న డిమాండ్ చేసారు, గురువారం పి.లేవిడి గ్రామంలో జ్వర పీడిత రోగులను పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం సంభవించడంతో గిరిజన ప్రజలకు ఎక్కువ మంది మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడుతున్నారని, గతంలో అనేకమంది గిరిజనులు ఈ వ్యాధులు బారిన పడి సరైన వైద్యం అందక మృత్యువాత పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం సక్రమంగా అందక పోవడంతో గిరిజనులు ఆర్ఎంపి వైద్యులు ను ఆశ్రయించవలసి వస్తుందని, ఇదే అదునుగా చూసుకొని గిరిజన ప్రజల దగ్గర వేల రూపాయల ఆర్ఎంపీ వైద్యులు దోచుకుంటు సరైన వైద్యం అందించక ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారని, వర్షాకాలం నేపథ్యంలో అధికారులు గ్రామాల్లో ముందస్తుగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి అవగాహన కల్పించాలని అంతేకాకుండా ప్రతి గ్రామంలో కూడా పారిశుద్ధ లోపం లేకుండా పారిశుద్ధ పనులు చేపించాలని, ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించి రోగులతో వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలని , మూడు గిరిజన నియోజకవర్గ కేంద్రాలైన కురుపాం, పాలకొండ, సాలూరు లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను త్వరగా నిర్మించినట్లయితే, గిరిజన ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువులో ఉంటాయని కావున తక్షణమే ఆ దిశగా ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవనాలు పెంచాలి

పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట: ఉపాధిహామీ ద్వారా చేపడుతున్న ఉద్యానవన ప్లాంటేషన్ ను పెంచాలని ఐటీడీఏ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం 20 మండలాలకు చెందిన ఏపీడీలు, ఏపీవోలు, ఈసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా పీవో మాట్లాడుతూ అటవీ పట్టాలు కలిగిన లబ్ధిదారులకు 150 రోజుల పనిదినాలు కల్పించాలని సూచించారు. దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతీ మండలంలో 100 ఎకరాల వరకు హార్టికల్చర్ ప్లాంటేషన్ చేయాలని అన్నారు. ఐటిడిఎ పరిధిలోగల అన్ని పాఠశాలల్లో, ఆసుపత్రిలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. వర్షాకాలంలో కూడా ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అందుకు తగ్గ పనులను గుర్తించాలని అన్నారు. ఉపాధిహామీ సిబ్బంది భాద్యతయుతంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీహరిరావు, ఏపీవోలు, ఈసీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..

ఘనంగా శ్రీలక్ష్మి నరసింహ

స్వామి ముడుపుల పూజలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరంలోగల శ్రీలక్ష్మి నరసింహాస్వామి ఆలయంలో ప్రతీ గురువారం జరుగుతున్న ముడుపుల పూజలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా చేస్తున్నారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున నాలుగున్నర గంటల నుండి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు పూజలను నిర్వహిస్తారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందనతో పెద్దఎత్తున వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. అన్ని వర్గాల వారు,మహిళలూ,పురుషులు, యువతీ యువకులు సైతం పెద్దఎత్తున ముడుపులు కట్టి ఉపవాసదీక్షను పాటిస్తూ పూజలు చేస్తున్నారు. అందరికీ శుభం కలుగుతుందని పలువురు భక్తులు తెలిపారు.

చిన్న శ్రీనును పరామర్శకోసం తరలివెళ్ళిన

మన్యంజిల్లా నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తండ్రి, రాష్ట్రవిద్యా శాఖామంత్రి బొత్ససత్యనారాయణ మేనమామ మజ్జి నరసింగరావు గురువారం ఉదయం మృతి చెందారని తెలుసుకున్న నియోజక వర్గంలోని నేతలంతా విజయనగరం తరలి వెళ్లారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు, రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, రాష్ట్ర ఎస్సీ కమీషన్ మెంబర్ ఎస్ జయమణి, పార్వతీపురం పురపాలక,పార్వతీపురం,సీతానగరం, బలిజిపేట మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, క్రియాశీలక నేతలు విజయనగరం వెళ్లి చిన్న శ్రీనును పరామర్శ చేశారు.

ఎర్ర సామంతవలస ఆశ్రమ పాఠశాల విద్యార్థికి

ట్రిబుల్ ఐటీలో చోటు

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో ఎర్ర సామంత వలస గ్రామంలో గురువారం విడుదల చేసిన ట్రిబుల్ ఐటీ సీట్లు యర్రసామంతవలస గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి మర్రి.చందు 552 మార్కులు కు ఒంగోలులో కళాశాలలో లభించింది ట్రిబుల్ ఐటీ సీటు లభించిందని తెలియపరచడానికి సంతోషిస్తూ యున్నాం. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి పుష్పనాథం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఆదిత్య విద్యాలయంలో గురువారం నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. 300 మంది రోగులు హాజరయ్యారు. తిరుమల మెడికవర్, స్వామి కంటి ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించారు. చిన్నమాంబ సేవా సంఘం, విజయనగరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరయ్యే రోగులకు బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. స్వామి కంటి ఆసుపత్రి వైద్యులు మంచు కుమారి స్వామి రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు చెప్పారు. శిబిరంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణశాంతి, కార్యదర్శి నీత విజ్ఞాణి, డిజిఇ డాక్టర్ వెంకటేశ్వర్లు, పాఠశాల కరస్పాండెంట్ వి సూరిబాబు, ప్రధానోపాధ్యాయులు అమృత, పిఆర్ఓ మురళీ పాల్గొన్నారు..

సార్వత్రిక టీకా కార్యక్రమం డిజిటలైజేషన్ పై శిక్షణ

విశాలాంధ్ర -పార్వతీపురం/బెలగాం: సార్వత్రిక టీకా కార్యక్రమం డిజిటలైజేషన్ పై, తట్టు, రుబెల్ల నిర్మూలనకు మిషన్ ఇంద్రదనుష్ ప్రోగ్రాం పై గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అధ్యక్షతన వైద్యాధికారులకు, సూపర్ వైజర్ లకు గిరిమిత్ర సమావేశ భవనంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ ఇవ్వడానికి డబ్ల్యుహెచ్ఓ సర్వలెన్స్ వైద్యాధికారి డాక్టర్ జిసి హర్షిత్, స్టేట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జాషువా అభిషేక్ లను విజయవాడ నుండి వైద్యారోగ్య శాఖ, ఇమ్యునైజేషన్ విభాగం నియమించడం జరిగింది. వీరు పవర్ ప్రజంటేషన్ ద్వారా పూర్తి స్థాయిలో ఈ శిక్షణకు సంబందించిన అంశాలను వివరించారు. ఈ శిక్షణను ఉద్యేశించి డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకా కార్యక్రమాన్ని డిజిటలైజేషన్ చేయడంలో బాగంగా యూవిన్ (యుడబ్ల్యుఐఎన్) పోర్టల్ ప్రవేశపెట్టారని ఫలితంగా షెడ్యూల్ ప్రకారం పూర్తిస్థాయిలో టీకా జరిగిన పిల్లలకు ఆన్లైన్ ద్వారా టీకా సర్టిఫికేట్ జెనరేట్ అయి డౌన్లోడ్ చేయవచ్చున్నారు. అదేవిధంగా టీకా వేయబడని పిల్లలను (డ్రాప్ ఔట్స్, లెఫ్ట్ ఔట్స్) సులభంగా గుర్తించవచ్చున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తట్టు, రుబెల్లా నిర్మూలనకు మిషన్ ఇంద్ర ధనుష్ 5.0 ప్రోగ్రాం ను వైద్య ఆరోగ్య శాఖ ప్రవేశ పెట్టడం జరిగిందని, వీటికి సంబంధించిన సర్వే ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో జరుతుందని వైద్య సిబ్బంది ఐదు సం.లోపు పిల్లల ఇంటింటి సర్వే జరిపి దద్దుర్లతో కూడిన జ్వర లక్షణాలు గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహన రావు మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వారికివ్వబడిన మొబైల్ నంబర్లను (ఐడి) ఉపయోగించి యూవిన్ (డబ్ల్యుఐఎన్) పోర్టల్ కు సంబందించి లాగిన్ అవ్వాలని, అనంతరం వారి పరిధిలో ఉన్న సచివాలయాల వారీగా వైద్య సిబ్బంది పోర్టల్ లాగిన్ అవ్వాలని అన్నారు. అదేవిధంగా మిషన్ ఇంద్రధనుష్ 5.0 సర్వే కొరకు మైక్రో ఏక్షన్ ప్లాన్ సంబంధిత ఫార్మాట్ లో పూర్తి చేసి ఈ నెల 23 తేదీ లోపు జిల్లా ఆరోగ్య కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం%ఒ%హెచ్ఓ జి. వెంకటరమణ, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నవీన్, డాక్టర్ వినోద్, డిఎస్ఒ శంకర్, డిపిఒ లీలారాణి, సిబ్బంది జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ గురుకుల కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం : ఈ నెల 15వరకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తాటిపూడి వద్ద గల ఆంధ్ర ప్రదేశ్ గురుకుల బాలికల కళాశాలలో ఇంగ్లీషు, రసాయనిక శాస్త్రం సబ్జెక్టుల్లో తాత్కాలిక ప్రాతిపదికన భోదించటకు గానూ అర్హత గల మహిళా అభ్యర్ధుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీఆర్జేసీ తాటిపూడి ప్రిన్సిపాల్ చౌదరి శారదాబాయి గురువారం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా కళాశాల కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలని ఆమె కోరారు. సందేహాలు ఏమైనా ఉంటే 9866559729 నంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సమర్థవంతంగా ఇంటింటి సర్వే చేపట్టాలి

విశాలాంధ్ర-గజపతినగరం : ఓటర్ జాబితా పై ఇంటింటి సర్వే సమర్థవంతంగా జరపాలని గజపతినగరం తాసిల్దార్ మరడాన అరుణకుమారి ఆదేశించారు గురువారం గజపతినగరం సాయి సిద్ధార్థ కళాశాలలో గజపతినగరం బోండపల్లి మండలాలకు సంబంధించిన బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ చేర్పులు తొలగింపులు తో పాటు డోర్ నెంబర్లు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు బోండపల్లి తాసిల్దార్ ప్రసాదరావు ఎన్నికల డిటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారధి జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-మెంటాడ : రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమును సమపాలనతో పరిపాలన సాగిస్తూ ప్రజల మన్ననలను పొందిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రభుత్వ పథకాలు అమలు పరచుటమే కాకుండా వాటిని ప్రజల ముంగిట కు చేర్చే కార్యక్రమాలను చేపట్టే ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఘనత పొందుతున్నారని వైసీపీ మండల అధ్యక్షులు ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు అన్నారు. గురువారం మండలంలోని పెట్బాడ, ఆగూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి పనిచేస్తూ వస్తున్నారని ప్రజల కొరకు నవరత్నాలు గడపగడపకు కార్యక్రమం వంటి వి ప్రవేశపెట్టి ప్రజల ముంగిటకు పరిపాలన తీసుకువచ్చి అందరకు సంక్షే మ పథకాలు అందజేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా ఎంతోమందికి తక్షణ సమస్య పరిష్కారం కావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ నిర్ణయించిన 11 రకాల సేవలను ఉచితంగా పొందవచ్చని ఈ పథకాన్ని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పిట్బాడ సచివాలయం పరిధిలో 372 కుల ధ్రువీకరణ పత్రాలు, ఆగూరు గ్రామ సచివాలయం పరిధిలో 286 కుల ధ్రువీకరణ పత్రాలు, 236ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర నాయుడు, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో త్రివిక్రమరావు, పంచాయతి ఎలక్షన్స్ అధికారిని రామామణి, వివిధ శాఖల అధికారులు,వైసిపి నాయకులు సర్పంచ్ కాపరపు నాయుడు బాబు పాసల ప్రసాద్, సీనియర్ నాయకులు రెడ్డి రాజు అప్పల నాయుడు, సచివాలయం కన్వీనర్ కనిమెరక త్రినాథ్, ఆయా గ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ జలకళకు జీవం పోయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: వైస్సార్ జలకలకు జీవం పోసిఈ ఏడాది ఖరీఫ్ పంటలకు చెరువులు ఆదుకునేలా చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర చర్యలు పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుదు కోరారు. గురువారం ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి, పార్వతీపురం మండల అధ్యక్షులు బలగ శంకర్రావు, ఉపాధ్యక్షులు అన్నా భత్తుల దుర్గాప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లి వెంకటరావుతో కలిసి ఈ ఏడాది ఖరీఫ్ కష్టాలు గూర్చి విలేకరులతో మాట్లాదారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది నైరుతి ఋతుపవనాలు ఆలస్యంగా రావడం, మందకోడిగా కదులుతుండడంతో వర్షాలు బొటాబొటి గా ఉన్నాయన్నారు. ఈపాటికే ఉబాలు పనులు ముమ్మరంగా జరిగి ఉండేవని, అటువంటిది ఈ ఏడాది వర్షాలు ఎడపెట్టడంతో కొన్ని ప్రాంతాలలో నారుమల్లు కూడా ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటి రుతుపవనాల దోబూచులాట చూస్తే ఈ ఏడాది వర్షాలపై అనుమానం కలుగుతుందన్నారు. దీంతో ఈ ఏడాది రైతులకు చెరువుల నీరే దిక్కయ్యే పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి పార్వతీపురం మన్యం జిల్లాలోని చెరువుల నీరు రైతుల ఖరీఫ్ పంటలకు ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనిలో భాగంగా చెరువుల్లో నీరు బయటికి వృధాగా పోకుండా ఉండేందుకు బలహీనంగా ఉన్న చెరువు గట్లను బలంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలన్నారు.అలాగే మరమ్మతులకు గురైన చెరువులు, కానాలు, మధములు, షట్టర్లు, చప్తాలు, చెక్ డ్యామ్ లు, చెరువు పర లు తదితర వాటిని అందుబాటులోకి తీసుకొచ్చి రైతుకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే జిల్లాలో ఉన్న జంఝావతి, తోటపల్లి , వేగవతి, గోముఖి, సువర్ణముఖి, చంపావతి, వట్టిగెడ్డ, పెదంకలాం, సీతానగరం ఆనికట్, పారాది, సురా పాడు, ఆంధ్ర, గోస్తని తదితర ప్రాజెక్టుల ద్వారా నీటిని విడుదల చేసి వాటి సమీపంలో ఉన్న చెరువులను ప్రాజెక్టుల నీటితో నింపి చెరువుల్లో నిల్వ చేసిన నీటితో రైతుల పంటలకు సమయానికి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, పాలకులు ముందు చూపుతో ఈ ఖరీఫ్ ను గట్టెక్కించాలని వారు కోరారు. దీనిపై పాలకులు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఉపయోగపడేలా డాక్టర్ వైయస్సార్ జలకళకు జీవం పోయాలన్నారు.

అర్హుల సంక్షేమమే జగనన్న సురక్ష ధ్యేయం

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అర్హుల సంక్షేమమే జగనన్న సురక్ష ధ్యేయమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం ఆలుగుబిల్లి, ఎస్.కోట తలారి సచివాలయాల పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలను ఎమ్మెల్సీ రఘురాజు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, పెన్షన్లు గతంలో అర్హులకు అందని ద్రాక్షలా ఉండేవని, అలాంటిది ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తూ, వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచిచేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష ఉద్దేశ్యమన్నారు. అర్హత ఉండి కూడా చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన అర్హులకు లబ్ధి చేకూర్చడమే ముఖ్యమంత్రి అభిమతమని వెల్లడించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి, నోరు తెరిచి అడగలేని, పొరపాటున ఎక్కడైనా, ఎవరైనా పథకాలు పొందకుండా మిగిలిపోయి ఉంటే ఆ అర్హులకు కూడా మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమం అని వివరించారు. అర్హులై ఉండి ఏ ఒక్కరూ కూడా పలానా సేవలు కాని, పలానా లబ్ధి కాని అందలేదని చెప్పే అవకాశం లేకుండా, జల్లెడ పట్టి మరీ అర్హు లను గుర్తించి పథకాలే కాదు వారికి కావల్సిన డాక్యుమెంటేషన్లు కూడా ఇస్తారన్నారు. అనంతరం వివిధ రకాల ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అక్కడికక్కడే ధృవపత్రాలను అందజేసారు. కార్యక్రమంలో ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, మండలంలోని ఇతర పంచాయితీల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శేషుబాబు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 20, 21, 22, 23,24 డివిజన్లకు సంబంధించి ఆయా సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష పథకం అమలు కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 2,534 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందించి ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో కమీషనర్ ఆర్ శ్రీ రాములనాయుడు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను సులభతర రీతిలో పూర్తి ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజల స్పందన అనూహ్యంగా లభించడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో జగనన్న సురక్ష ఒకటని అన్నారు. ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత చూపుతున్నారని అన్నారు. ఇంటి వద్దకే పింఛన్లు తెచ్చి అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ లబ్ధిదారుల ఖాతాలకే నేరుగా వేయడం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు అయిందని అన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని ప్రజాజీవనం మరింత సుఖవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బవిరెడ్డి సతీష్, పిల్ల రాధా భవాని, కంటుభుక్త తవిటిరాజు, కనకల నాగవల్లి, వైసిపి నాయకులు కేదారిశెట్టి లక్ష్మణరావు, రామేశ్వరపు రామారావు, కనకల గిరి, అవినాపు లక్ష్మణరావు, ఏసీపీలు మధుసూదన్ రావు, అమ్మాజీ రావు,నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

సచివాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : గ్రామ సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ పరిపాలన, సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, ఆలుగుబిల్లి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం వైఎస్సార్ విలేజ్ క్లినిక్ లను ఎమ్మెల్యే కడుబండి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ ఎన్నో కలలు కన్నారని, వాటిలో ప్రత్యేకమైనది 'గ్రామ స్వరాజ్యం' అన్నారు. ఈ కలను సాకారం చేసుకునే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చిందని స్పష్టం చేశారు. అవినీతికి కానీ, వివక్షతకు కానీ తావు ఇవ్వకూడదని, పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కొత్త వ్యవస్థ అక్టోబర్ 2, 2019 న ప్రారంభించబడిందని తెలిపారు. అయితే పౌరుల ఇంటింటికి ప్రభుత్వ సేవలను అందించడానికి ఆగస్టు 15, 2019 న వాలంటీర్ల వ్యవస్థ ప్రారంభించబడిందని వెల్లడించారు. మన ప్రభుత్వం పటిష్టమైన డెలివరీ వ్యవస్థను అందించే లక్ష్యంతో గ్రామీణ స్థాయిలో సేవలను బలోపేతం చేయడానికి, పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఆర్బీకేల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందజేయడం, వారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కూడా ప్రభుత్వమే నేరుగా చేస్తోందని తెలిపారు. ఇక వైఎస్సార్ విలేజ్ క్లినిక్ ల ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. గత ప్రభుత్వాలకు ధీటుగా మేలైన పాలన అందజేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకి ధృవ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సీనియర్ నాయకులు శానాపతి చంద్రారావు, జె.సి.ఎస్ మండల ఇన్చార్జి వాకాడ సతీష్, పోతనాపల్లి వెంకటరావు, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, మోడి కాశీ విశ్వనాథ్, బీల వెంకటరావు, చామలపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, రాయవరపు సత్యం మాస్టారు, రాయవరపు జగన్నాథం, కిలపర్తి సత్యం, ముమ్ములూరి సోంబాబు, వసి సర్పంచ్ బంగారు నాయుడు, వెంకటరమణపేట సర్పంచ్ శివకోటి, ఎస్.కోట తలారి గ్రామపెద్ద అనంత, ఎస్.కోట ఎంపీటీసీ కదారి అప్పయ్య, మోపాడ కోటి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శేషుబాబు పాల్గొన్నారు.

8 కేజీల గంజాయి పట్టివేత : ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర-బెలగాం : ఒడిషా రాష్ట్రం నుండి నాసిక్ (ముంబాయి)కు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పార్వతీపురం రైల్వే పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పార్వతీపురం ఆర్పీఎఫ్ ఎస్ఐ లెంక రమణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్లో విశాఖపట్నం వైపు వెళ్లే ట్రైన్ కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులను వారి వద్ద ఉన్న లగేజీలను రైల్వే పోలీసులు తనిఖీలు చేపడుతుండగా ఒడిషా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పోలీసు వారి తనిఖీలను గమనించి వారి వద్ద ఉన్న రాలి బ్యాగ్ తో తప్పించుకుని పారిపోవుటకు ప్రయత్నించుగా జీఆర్పీ హెచ్.సి రత్నాకుమార్ తన సిబ్బంది సహాయంతో వారిని తనిఖీలు చేపట్టగా వారి వద్ద ఎనిమిది కేజీల గంజాయిని గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని ప్రాథమిక విచారణ చేపట్టగా వారు ఒడిషా రాష్ట్రం రాయగడ జిల్లా గజిగాం పంచాయతీ బిల్లేసు గ్రామానికి చెందిన కాశి సిమంచల్ అదే గ్రామానికి చెందిన దోస కాశి అని విచారణలో వెల్లడైందని, ఒడిషా రాష్ట్రం టికిరి గ్రామంలో 8 కేజీల గంజాయిని కేజీ 1500/- ఖరీదు చేసి మహారాష్ట్ర నాసిక్ లో అమ్ముటకు తీసుకొని వెళుతున్నట్లు వెల్లడైందని నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని ఎస్ఐ రమణ తెలిపారు. తనిఖీల్లో జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రత్నకుమార్, ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఎస్ఎన్ రావు పాల్గొన్నారు.

అర్హులకు జగనన్న సురక్షతో మేలు..



విశాలాంధ్ర -పార్వతీపురం: అర్హతకలిగిన ప్రతీ ఒక్కరికీ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవస రమైన సేవలన్నింటినీ అందజేసి మేలుచేకూర్చాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బలిజిపేట మండలం లోని చిలకలపల్లి, నూకలవాడ గ్రామ సచివాలయాల పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష శిబిరాలను గురువారం పరిశీలించారు. జగ నన్న సురక్ష పథకం అమలు, అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి టోకెన్లు జారీ, ఇతర సౌక ర్యాలపై ఆరా తీశారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అందుతున్న సేవ లను లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి జగనన్న సురక్ష ద్వారా లబ్ధి, సంతృప్త స్థాయి, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అవసరమైన ధృవపత్రాలను ఇంటి వద్దకే వచ్చి అందజేస్తున్న ఒదుకు ప్రజలు ఆనందం వ్యక్తపరచడంతో కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు . జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సేవలను అందించాలని, ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చైతన్యం తీసుకు రావాలని సూచించారు. ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టకుండా కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు లేక ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఏ ఒక్కరూ దూరం కాకూడదని, అర్హులు మిగలకుండా సంక్షేమ, అభివృద్ధి పథకాలు లబ్ధిపొందలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరు చేసిన ధ్రువపత్రాలను కలెక్టర్ చే లబ్ధిదారులకు అందజేశారు. ల్యాండ్ రీ సెర్వేలో భాగంగా మ్యుటేషన్స్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

వరి నారుమడిని పరిశీలించిన కలెక్టర్

నూకలవాడ రైతు భరోసా కేంద్ర పరిధిలోని వరినాట్లు వేసిన పంటపొలాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. భూసారం కొరకు పచ్చిరొట్ట, జీలుగలు విత్తనాలు వేసిన పొలాలను పరిశీలించి రైతులు తో మాట్లాడారు. 50శాతం రాయితీ పైన జీలగలు విత్తనాలు వ్యవసాయ శాఖ సరఫరా చేయగా తీసుకొని ఎకరాకు 10 కేజీల విత్తనాలు వేయడం జరిగిందని, 35-45 రోజుల వ్యవధిలో పొలంలో బాగా కలియ దున్ని మురగ పెట్టడం జరుగుతుందని, తద్వారా భూమిలోని సేంద్రీయ కర్బన్ పెరిగి నత్రజని స్థిరీకరణ, 5-7 టన్నుల పచ్చిరొట్ట భూమికి అందుతుందని ఎరువుల వాడకం 10-15శాతం వరకు తగ్గుతుందని జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్ కలెక్టరుకు వివరించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ఎంత మేరకు వరి విత్తనాలు, పచ్చిరొట్ట, జీలగలు విత్తనాలు అందాయన్న విషయాలను రైతు ముంజేటి ఈశ్వర రావు ను అడిగి ఆరా తీశారు. రైతు వేసిన సాంబామసూరి నారుమడిని, వరి ఎద సాగుచేస్తున్న పొలాలను పరిశీలించారు. రైతు భరోసా కేంద్రంలో ఏ ఏ రకాల విత్తనాలు ఇచ్చారు ఎరువుల నిల్వలు గురించి ఆరా తీయడం జరిగింది. రైతు భరోసా కేంద్రాలు లో ఉన్న లైబ్రరీ ద్వారా రైతులు పరిజ్ఞానాన్ని పెంపొందించాలని, వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రతి పదిహేను రోజులకు ఒక సారి రైతు భరోసా కేంద్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రంలో ఉన్న టెలివిజన్ లో పంటల సాగుకు పాటించవలసిన మెళుకువలు, జాగ్రత్తలకు సబందించిన వీడియోల ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో బలిజిపేట జడ్పీటీసీ ఏ.రవికుమార్, బలిజిపేట తహసీల్దార్ అప్పలరాజు, ఉపతహసిల్దార్ రత్నకుమారి , గ్రామ వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కురిటి లక్షునాయుడు, మండల వ్యవశాయాధికారి శ్రావణ్ కుమార్ నాయుడు , గ్రామ వ్యవసాయ సహాయకులు మనికృష్ణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

డెంకాడలో పవన్ దిష్టిబొమ్మను దహనం చేసిన వాలంటీర్లు

విశాలాంధ్ర -డెంకాడ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలం టీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం డెంకాడ సచివాలయం వద్ద వైసీపీ నాయకులతో కలిసి వాలంటీర్ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న తమను తన వ్యాఖ్యలతో అవమానించినందుకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని కోరారు పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నిరసన కార్యక్రమాలు చేపట్టారుఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం సిరికి అప్పారావు కర్రీ కృష్ణ గ్రామ సర్పంచ్ పతివాడ గౌరీ వైస్ సర్పంచ్ ఆదినారాయణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్స్ విద్యా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర- బలిజిపేట: మండలంలో వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మండల విద్యాశాఖ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మండల విద్యాశాఖ అధికారి-1 సామల సింహాచలం కోరారు. గురువారం ఎంఈఓ కార్యాలయంలో వెల్ఫేర్ అండ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ఎంఈఓ సామల మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం ఎంతో ఖర్చు చేస్తున్నదని, అనేక రకాల విద్యా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. కాబట్టి ప్రభుత్వం విద్యా రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను సచివాలయ స్థాయిలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ అర్హులైన విద్యార్థులకు అందజేసేందుకు కృషి చేయాలన్నారు. విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖతో కలిసి ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ పనిచేయాలన్నారు. ముఖ్యంగా డ్రాప్ ఔట్స్ లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలను కూడా గుర్తించి ఆసమాచారాన్ని విద్యా శాఖకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఎం ఆర్ సి సిబ్బంది భద్ర, శారద తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణపతకం విజేతకు సత్కారం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఖేలో ఇండియా పోటీలలో స్వర్ణపతకం సాధించిన బెల్లాన నానిని విజయనగరం రోటరీ క్లబ్ ప్రతినిధులు గురువారం సత్కరించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఆదిత్య విద్యాలయంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణశాంతి, కార్యదర్శి నీత విజ్ఞాణి, డిజిఇ డాక్టర్ వెంకటేశ్వర్లు నానికి దుశ్శాలు కప్పి సత్కరించారు. నాని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి సూరిబాబు, హెచ్ ఎం అమృత పాల్గొన్నారు.

ధర్మవరం హైస్కూల్ ప్లస్ కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీకి ఎంపిక

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన మిడతాన లిఖిత, ద్వితీయ స్థానం పొందిన కరగాన జాహ్నవి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఇన్చార్జి హెచ్ఎం ఎస్.శివరామకృష్ణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థినిలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన ఈ ఇద్దరు విద్యార్థినిలు ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ లో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో చేరినట్లు తెలిపారు. ఈరోజు వెలువడిన ట్రిపుల్ ఐటీ మెరిట్ లిస్టులో ఇద్దరు విద్యార్థినిలు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు విద్యార్థినిలను కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ కళాశాల అధ్యాపకులు రహీం షేక్ లాల్, పొట్నూరు శివాజీ జయలక్ష్మి రాజేష్, ఎస్వీఎస్ఎన్ మూర్తి, (సతీష్ మాస్టర్) పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, సకీనా బి, కిరణ్, ఈశ్వరరావు, హరి, ఎల్ వి సత్యనారాయణ, బి. నారాయణరావు, డి శ్రావణి, సిహెచ్ లావణ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర -గజపతినగరం: ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని గజపతినగరం ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక కోరారు గురువారం గజపతినగరం సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ కర్రి రాము నాయుడు ఎంపీటీసీ కర్రి కళావతి ఈవో మంత్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

దిశ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ దీపిక ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా ఎస్పీ ఎం.దీపిక గురువారం దిశా మహిళ పోలీసు స్టేషనును ఆకస్మికంగా సందర్శించి, స్టేషను రికార్డులు, రిసెప్షన్ రికార్డులు, సిడిఫైల్స్ ను తనిఖీ చేశారు. మహిళల రక్షణకు, భద్రతకు ప్రత్యేకంగా రూపొందించిన దిశయాప్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు స్టేషనుకు వచ్చే బాధితుల సమస్యలను తెలుసుకొని, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, న్యాయం చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో దిశ ఇన్ఛార్జ్ డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సిఐ బి.నాగేశ్వరరావు హాజరుగా ఉండి, నమోదైన కేసుల్లో సాధించిన ప్రగతిని జిల్లా ఎస్పీకి వివరించారు. ఎస్సైలు మరియు సిబ్బంది హాజరుగా ఉన్నారు.

జగనన్న సురక్షలో దరఖాస్తు చేసుకున్న అర్హుల పత్రాలు జారీ చేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-మెరకముడిదాం : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అర్హులు పత్రాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పథకాలపై ఆరా తీయాలని సూచించారు, ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల సేవలను ఉచితంగా అందజేయాలని చెప్పారు. మెరకముడిదాం మండలంలో ఆమె గురువారం విస్తృతంగా పర్యటించారు, అభివృద్ధి పనులను పరిశీలించి మండల అధికారులకు పలు సూచనలు చేశారు. పోషకాహార పంపిణీ మధ్యాహ్న భోజన పథకం అమలు అంగన్ వాడి సెంటర్ నిర్వహణ ఎనీమయా పోషకాహార లోపం సంపూర్ణ పోషణ పిల్లలు ఆరోగ్య తనిఖీలు తదితర అంశాలపై కూడా ఆరా తీశారు గరుగుబిల్లి గ్రామంలో జరగనున్న సురక్ష కార్యక్రమం పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు కూడా పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కిచెన్ షెడ్ ను పరిశీలించారు మధ్యాహ్నం భోజన రాగిజావను రుచిచూచారు 10వ తరగతిల విద్యార్థుల పరిశీలించారు. భవనాలను వెంటనే ప్రారంభించాలి . నిర్మాణం పూర్తయిన సచివాలయము ఆర్ బి కే భవనాలను ఈ నెలాఖరులాగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. శాతం వలస గ్రామంలో నిర్మాణములు ఉన్న సచివాలయాన్ని తనిఖీ చేశారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు ప్రజలను స్వీకరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారుల అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు వారికి అందజేస్తున్న పోషకాహారము విద్యాబోధన ఆరోగ్య తనిఖీలు గర్భిణీలకు అందజేయనున్న పోషకాహారం తదితర అంశాలపై ఆరా తీశారు వివిధ రకాల రికార్డులను తనిఖీ చేశారు. రీ సర్వే త్వరగా పూర్తి చేయాలి. భూముల రీసర్వే ప్రక్రియను మండంలో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు ప్రతి గ్రామాన్ని సంపూర్ణంగా చర్య చేసి రికార్డులు పనులు త్వరగా పూర్తి చేయాలని ఏ గ్రామంలో కూడా పెండింగ్ ఉండకూడదని స్పష్టం చేశారు. మండలంలో జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షించారు పాత తాసిల్దార్ కార్యాలయం మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు, బుధ రాయవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు రోగులకు అందిస్తున్న సేవలు ఓపి రక్తహీనత కేసులు అంశాలపై ఆరా తీశారు మందులు సరఫరా వైద్య పరికరాల పనితీరును తెలుసుకున్నారు పీహెచ్సీలో ప్రసవాల సంఖ్యను పెంచాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్డీవో ఎం అప్పారావు, డి ఎల్ డి ఓ నిర్మలాదేవి, డిప్యూటీ ఈవో బ్రాహ్మజీ, ధ్వమ ఏవో లక్ష్మణ్ తాసిల్దార్ విజయభాస్కర్ ఎంపీడీవో రత్నం ఏవో శ్రావణి తేజ. తదితరులు అధికారులు అందరూ పాల్గొన్నారు. ..

మహిళల ఆర్థికాభివృద్ధే వైసీపీ లక్ష్యం..

వబ్బంగిలో గడపగడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ

విశాలాంధ్ర-కురుపాం: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికాభివృద్ధి చెందటమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ అన్నారు. గురువారం మండలంలోని ఒబ్బంగి పంచాయతీ లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంనిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందే తీరు తెలుసుకునీ ఆర్థిక ప్రయోజనం ఏమేరకు జరిగిందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలు అందుకోవాలని... సమస్యలు ఉంటే సచివాలయంలో పరిష్కారం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొంది లబ్ధి పొందాలని సూచించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మునుపెన్నడూ లేని విధంగా గిరిజన ప్రాంతాల్లో సమూల అభివృద్ధి ఈనాలుగు సంవత్సరాల కాలంలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి ,జడ్పీటీసీ సుజాత ,ఎఎంసి మాజీ చైర్మన్ ఎస్.వెంకటరావు ,వైస్ ఎంపీపీ అన్నాజీ రావు ,రంగారావు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, ఆలుగుబిల్లి గ్రామ సచివాలయం పరిధిలో 227వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను ఎమ్మెల్యే తెలుసు కున్నారు. ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌ తుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ, మూడేళ్ళలో దేవుడి దయతో.. మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు కుడా మంచి చేస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, కొట్టం చంద్రారావు, జె.సిఎస్ మండల ఇన్చార్జి వాకాడ సతీష్, పోతనపల్లి వెంకటరావు, డైరెక్టర్ డి. పద్మ, మోడే కాశీ విశ్వనాథ్, బీల వెంకట్రావు, చామలపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, రాయవరపు సత్యం మాస్టారు,రాయవరపు జగన్నాథం, కిలపర్తి సత్యం,వీరనారాయణ సోంబాబు, వసి బంగారు నాయుడు, వెంకట రమణ పేట శివ కోటి,ఎస్.కోట తలారి అనంత, ఎస్.కోట ఎంపీటీసీ కదారి అప్పయ్య, చింతల నారాయణ మూర్తి, వేమలి జగదీష్,ఉల్లి శంకర్,అప్పల సత్యం,మోపాడ కోటి, బలగలం సంతోష్ మండలంలో వున్న సర్పంచ్లు, ఎంపీటీసీలు,ఇతర ముఖ్య నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

మజ్జి నర్సింగరావు కి కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తండ్రి మజ్జి నరసింహారావు గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. అతని పార్థీవ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ప్రదీప్ నగర్ లోని జెడ్పి చైర్మన్ స్వగృహం వద్ద ఉంచారు. వారి పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించి, చిన్న శ్రీనుపరామర్శించారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు తోటపాలెం రోటరీ స్వర్గధామంలో అంతిక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి బొత్స ఝాన్సీ లక్ష్మీ ప్రభుత్వ విప్ మరియు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు, శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పల నాయుడు, బొత్స అప్పలనరసయ్య,, కడుబండి శ్రీనివాస రావు , అలజంగి జోగారావు, కంబాల జోగులు శాసనమండలి సభ్యులు డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు , ఇందుకూరి రఘు రాజు పాలవలస విక్రాంత్ , జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్విని, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొడ్డేట ప్రసాద్ , జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన్న రామ నాయుడు , డీసీఎంఎస్ చైర్మన్ ఆవనాపు భావన , ఎస్ కోట మాజీ శాసనసభ్యులు శోభ హైమావతి, జిల్లాలో గల ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించి కన్నీటి వీడ్కోలు పలికారు.

జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు సీఎం పరామర్శ

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ను, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పరామర్శించారు. శ్రీనివాసరావు తండ్రి మజ్జి నర్సింగరావు గురువారం ఉదయం మరణించిన విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఫోన్ ద్వారా పరామర్శించారు. మృతికి కారణాలు తెలుసుకున్నారు. శ్రీనివాసరావు కుటుంబానికి ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మేనమామ మజ్జి నర్సింగరావు కు మంత్రి బొత్స నివాళి

తన మేనమామ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) తండ్రి మజ్జి నర్సింగరావు కు, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి గురువారం సాయంత్రం చిన్న శ్రీను ఇంటికి వెళ్ళి, నర్సింగరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, నర్సింగరావు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు ఖండించండి

జనసేన పార్టీ కార్యక్రమాల కార్యదర్శి పాలూరు బాబు

విశాలాంధ్ర-బొబ్బిలి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వైసిపి పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు చేస్తున్న దుష్ప్రచారాన్ని జనసేన పార్టీ కార్యక్రమాల కార్యదర్శి పాలూరు బాబు ఖండించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి పాలూరి బాబు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ పైన పవన్ కళ్యాణ్ ఖండించారని వాలంటీర్లు వ్యక్తిగతంగా ఎక్కడ విమర్శించలేదని వాలంటీర్లు జనసైనికులు కూడా ఉన్నారని అన్నారు. వైసీపీ నాయకులు రెచ్చగొట్టి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి చెప్పులు దండలు వేయడం దిష్టిబొమ్మలు తగలబెట్టడం వంటి చర్యలు పాల్పడడం దుర్మార్గమన్నారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం ముందు పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీకి పూలమాలలతో పాలాభిషేకం చేసి జనసేన పార్టీని నాయకులు పవన్ కళ్యాణ్ పరిపాలన రావాలని, జన సైనికులు నినాదాలు చేశారు.

బాడింగి మండల వైద్యశాఖ అధికారిగా సతీష్ కుమార్ ఇన్చార్జి బాధ్యతలు

విశాలాంధ్ర -తెర్లాం బాడింగి మండల వైద్యశాఖ అధికారి గా ఇంచార్జి బాధ్యతలు స్వీకరించిన ఎం మ్. సతీష్ కుమార్ అక్షరకౌముది బాడంగి ప్రతినిధి : మండల పశు వైద్యశాఖ అధికారి గా ఇంచార్జి బాధ్యతలు స్వీకరించిన ఎం మ్. సతీష్ కుమార్. ఇక్కడ పనిచేసిన %ఎతీ%. గోవింద్ కు విశాఖపట్నమ్ బదిలీ కావడం తో పెంట లో పనిచేస్తున ఎం మ్. సతీష్ కుమార్ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిగా, గురువారం నాడు అయన ఇంచార్జ్ బాధ్యతలు స్వికరించారు.

ధరల నియంత్రణకు సహకరించండి

జేసీ గోవిందరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజలపై ధరల భారం పడకుండా మార్కెట్ లోని నిత్యావసర సరుకులు బియ్యం, కంది పప్పు, మినప పప్పు ధరల నియంత్రణకు వ్యాపారులు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు కోరారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్, కేటర్ డీలర్స్ లతో ధరల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ లో నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 15 తేదీ నుంచి నిర్దేశించిన ధరలు ప్రకారం దుకాణాలలో సరుకులు విక్రయించాలని ఆదేశించారు. దుకాణాల వద్ద ధరల పట్టికను వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాలమేరకు లీగల్ మెట్రాలజీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మార్కెట్ ధరల నియంత్రణకు పర్యవేక్షణ ఉంటుందన్నారు. రిటైల్, హోల్ సేల్ వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనల మేరకు సరుకులను నిల్వ ఉండాలని సూచించారు. మార్కెట్లో బియ్యం, కంది పప్పు, మినప పప్పు ధరలు పెరుగుదలకు కారణాలు, ఇబ్బందులను చర్చించారు. ఈకార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్, డిఎం దేవుల నాయక్, మార్కెటింగ్ సహాయ సంచాలకులు ఎల్.అశోక్ కుమార్, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గర్భాపు ఉదయ భాను, భోగి గోపాలకృష్ణ, సి ఎస్ డి టి లు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో నే తప్పుడు విమర్శలు

తెలుగు దేశం పార్టి ఇన్చార్జి తోయక జగధీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం: స్థానిక ఎమ్మెల్యే భవిష్యత్ ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్షం పై విమర్శలు చేస్తున్నారని కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక. జగధీశ్వరి అన్నారు. గురువారం చిన్న మేరంగి గ్రామంలోని మాజీ ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు గృహంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ 11వ తేదీన కురుపాం నియోజకవర్గంలో జరిగిన బస్సు యాత్ర విజయవంతం అవడంతో స్థానిక ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. 100 నుంచి 150 మంది వరకు జనాలు వచ్చారని సినిమా డైలాగులు మనాలని హితవు పలికారు.1000 బైకులతో 100 కారులతో వేలాదిమంది కార్యకర్తలు బస్సు యాత్రకు వచ్చినప్పటికీ 100 నుంచి 150 మంది వరకు వచ్చారని టిడిపి నీ విమర్శించడం సమంజసం కాదు.2014లో మీ మామ చంద్రశేఖర్ రాజు, 2019 ఎన్నికల్లో గెలిచిన పుష్పశ్రీవాణి కల్లబొల్లి మాటలు ఆపి నిజం తెలుసుకోవాలన్నారు.2024 ఎన్నికల్లో కచ్చితంగా పుష్ప శ్రీవాణి ఓడించి టిడిపి అభ్యర్థిని గెలిపించుకుంటామని రామకృష్ణ తెలిపారు. నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పుష్ప శ్రీవాణి సొంత మండలంలోని సమస్యలు గాలికి వదిలేసారని విమర్శించారు.నీ సొంత గ్రామమైన చిన్న మారంగిలో నాబార్డ్ పంచాయతీ నిధులు కోటి రూపాయలతో చెరువును బాగు చేసుకున్నారు కానీ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.నియోజవర్గ అభివృద్ధిపై ఎక్కడికి రావాలన్నా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

పశువైద్యులకు అవగాహన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గొర్రెల ఉత్పాదకను మెరుగుపరచడానికి పెంపకం మరియు పోషకాహారం విషయాలను ఎల్ ఆర్ ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ ఇళ్ల సతీష్ కుమార్ పశువైద్యులకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక వీటీ అగ్రహారం డివిజనల్ స్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల యొక్క ఉత్పాదకను మెరుగుపరుచుకోవడానికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఏ విశ్వేశ్వరరావు, జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ వైవి రమణ, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర -తెర్లాం: మండలం లో గురువారం ఎం.ఆర్. అగ్రహారం గ్రామ సచివాలయం పరిధిలో ఎంపీడీఓ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ అందరి సహకారంతో చక్కగా నిర్వహించుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు ఏకకాలములో మండలంలో ఎక్కువ సర్వీసులు ఈ సచివాలయం పరిధిలో ఇవ్వడం జరిగిందని, 900 పైచిలుకు సేవా వినతులు స్వీకరించి వాటిని ప్రజలకు అందజేయడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత దిగ్విజయంగా చేయడనికి గల కారణం గతవారం రోజులుగా వాలంటీర్లు చేసిన కృషి దాని ఫలితం అని కొనియాడారు. మరియు ఇంత దిగ్విజయ కార్యక్రమంలో పాల్గొని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేసిన సర్పంచ్ ప్రతినిధి కి మండల పరిషత్ మరియు సచివాలయం తరవున ధన్యవాదములు తెలియజేయచేశారు.

ట్రిపుల్ ఐటికి ఏడుగురు కుమరాం హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించిన 7గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటిలలో ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం సిహెచ్. పద్మావతి తెలిపారు. వీరిలో పి.కుసుమ, ఎస్.సాధన,ఎస్.గౌతమ్లు నూజివీడు ట్రిపుల్ ఐటికి ఎంపిక కాగా, వై. నిరుపమ, యాళ్ల భార్గవి,బి. మృదుల, పి. భార్గవిలు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

శిల్పారామంలో సరస్వతీదేవి, మహాత్మా గాంధీ విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రేపటి తరానికి మన దేవతల విశిష్టతను, స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను తెలియజేయాల్సిన అవసరం అందరిపైనా ఉందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. స్థానిక శిల్పారామం వద్ద ఆర్య వైశ్య సంఘం పెద్దలు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, ఏడుకొండలు కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆమె గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు పర్యాటకంగా నగరం అభివృద్ధి చెందు తోందన్నారు. పర్యాటకులను, స్థానికులను ఆకర్షించేలా ఏ కార్యక్రమమైనా శిల్పారామం వేదికగా జరగాలని.. తద్వారా మన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమాజ హిత కార్యక్రమాల కోసం ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఇక్కడ పుట్టి, విదేశాల్లో స్థిరపడినవారు సైతం మాతృభూమి కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు మండవిల్లి వెంకటరాజు, కుమ్మర గంటి శ్రీనివాసరావు, బందారు శేఖర్, తవ్వా మోహనరావు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి మినీ మేనిఫెస్టో

విశాలాంధ్ర-గజపతినగరం : టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో ను గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ప్రజల్లోకి తీసుకువెళ్లారు మండలంలోని పురిటిపెంట గ్రామంలో సూపర్ సిక్స్ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ వివరించారు అదేవిధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లంక చిన్ననాయుడు లంక సత్యనారాయణ మిత్తి రెడ్డి వెంకటరమణ లక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర- దత్తి రాజేరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం తో ప్రజల యొక్క సమస్యల పరిష్కారం దిశగా సఫలీకృతం అవుతున్నాయని ఇంగిలాపల్లి గ్రామంలో గురువారం ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇందులో11 రకాల సేవలతోపాటు ఎలాంటి సమస్యలైనా తక్షణమే పరిష్కరించేందుకు వీలుందన్నారు..ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, జే సి ఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర, బిఎస్ఎన్ఎల్ టెలికాం డైరెక్టర్ దత్తి చిరంజీవి తహసీల్దార్ గురుమూర్తి, సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి, వైసీపీ నాయకులు గర్భాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణరాజు

విశాలాంధ్ర -గుర్ల: నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షు రాలను పురందేశ్వరిని రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా కోశాధికారి అల్లూరి రామకృష్ణరాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

టిడిపి మినీ మేనిఫెస్టోను విస్తృత ప్రచారం చేయాలి : మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి



విశాలాంధ్ర-రేగిడి : భవిష్యత్ గ్యారంటీ పేరుతో టిడిపి పార్టీ మిని మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన స్త్రీలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచితం సిలిండర్లు , ప్రతి స్త్రీకి నెలకు 1500, ప్రతి విద్యార్థికి 15000, పేదలకు పూర్ టు రిచ్ పథకం, ప్రతి ఉచిత కొళాయి పథకాలను గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి,రేగిడి మాజీ ఎంపీపీ కిమిడీ రామకృష్ణ నాయుడు లు గురువారం టీడీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

వితంతు పెన్షన్ -హౌస్ హోల్డ్ స్ప్లిట్టింగ్ - సద్వినియోగం చేసుకోండి : తహశీల్దార్ డోల

విశాలాంధ్ర-బొబ్బిలి : ఒకే హౌస్ హెహోల్డ్ లో ఇద్దరు వితంతువులు లేదా ఒక సీనియర్ సిటిజన్ మరియు ఒక 60 సంవత్సరాల వయసు లోపల వ్యక్తి కలిసి ఉండి వారి ఇద్దరికీ ఒకే రైస్ కార్డు ఉన్న సమయాలలో ఒక వితంతువుకి పెన్షన్ వస్తు వేరొకరికి రానిపక్షంలో సురక్ష కార్యక్రమం ద్వారా లేదా స్పందన కార్యక్రమం ద్వారా హౌస్ హెహోల్డ్ స్పెల్టింగ్ చేసుకున్నవారు, హౌస్ హెహోల్డ్ లో వేరుగా ఉంటూ రైస్ కార్డులో కలిసి ఉన్నా కూడా ఇద్దరికీ వితంతు పింఛను గాని వేరే పింఛన్లు గాని పెట్టుకోవడానికి అవకాశం ఉన్నందున, ప్రజలు సచివాలయాలను సంప్రదించినప్పుడు సంబంధిత సచివాలయ సిబ్బంది ఈ విషయాన్ని గ్రహించి పెన్షన్లని ప్రాసెస్ కు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ డోల రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.

మహాత్మ జ్యోతిబా పూలే త్రిబుల్ ఐటీ లో ప్రతిభ

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం లో మహాత్మా జ్యోతిభాపూలే గురు కుల పాఠశాల కారాడ (కోమటిపల్లి)2022-2023 విద్యాసంత్సరం లో 10 వ తరగతి చదివిన 9 మంది విద్యార్థులుకు త్రిబుల్ ఐటీ లో సీట్లు సంపాదించుకున్నారని ప్రిన్సిపాల్ పురుషోత్తం విలేకరులకు తెలిపారు.. నూజివీడులో నాలుగు నూజివీడు ౨ 04 నూజివీడు లో నలుగురికి, ఒంగోలులో ఇరువురికి, శ్రీకాకుళంలో ముగ్గురికి, సీట్లు వచ్చాయని ప్రిన్సిపాల్ పురుషోత్తం విలేకరులకు తెలిపారు.బడే సోమశేఖర్ (584/600)-నూజివీడు, పెంట సాయికిరణ్ (579/600) -నూజివీడు, పూడి హర్షవర్ధన్ (576/600) నూజివీడు,గండిపిల్లి వినోద్ (573/600) -నూజివీడు,. గంట హరికృష్ణ (573/600) -శ్రీకాకుళం, మరడాన వినయ్ కుమార్ (564/600) శ్రీకాకుళం,సబ్బవరపు లోకేష్ 564/600 -శ్రీకాకుళం,. బంటు అజయ్ కుమార్ (563/600) -శ్రీకాకుళం . గుళ్ల యశ్వంత్ కుమార్ నాయుడు (571/600)-ఒంగోలు పలువురు విద్యార్థులకు ఐటీ సీట్లు సాధించుటలో కృషిచేసిన ఉపాధ్యాయ సిబ్బందికి ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.